


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 23 జూన్ 2025 4 పేజీలు







# త్వరలో.. స్థానిక సంస్థల ఎన్నికలు..??

- జూలై ఆగస్టు నెలల్లో ఎన్నికలు
- ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- సర్పంచ్ పదవి కాలం పూర్తయ్యి 18 నెలలు
- ఎన్నికలకు ద్వితీయ శ్రేణి నాయకుల ఎదురుచూపు
- గ్రామాల్లో మూలనపడ్డ అభివృద్ధి పనులు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

ఎప్పుడు ఎప్పడు అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలో జరగబోతున్నాయా... అంటే అవుననే సంకేతాలు ప్రభుత్వం నుండి వస్తున్నాయి. స్థానిక సంస్థల పదవీకాలం పూర్తయి సంవత్సరం గడిచిపోయిన ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. అదేవిధంగా స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో ఉన్న గ్రామపంచాయతీలు పలు అభివృద్ధి పనులకు దూరం అవుతున్నాయి. గ్రామాల్లో ముఖ్యమైన సానిటేషన్, చెత్త తొలగింపు, మురికి కాలువల నిర్వహణ కష్టతరమవుతుంది. గ్రామ పంచాయతీలలో నిధులు లేక కార్యదర్శిలు ఇబ్బందులకు గురవుతున్నారు.

2లో




### ఎన్ని ఇబ్బందులు ఎదురైనా

# సంక్షేమ పథకాలను కొనసాగిస్తాం

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ
- షాదీముబారక్, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ
- ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలు అందజేత

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా పేదల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిరంతరంగా కొనసాగిస్తుందని (మిగతా 2లో)



### ఫోన్ ట్యాపింగ్‌లో ప్రతి ఒక్కరూ

# జైలుకు వెళ్లడం ఖాయం

- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

సూర్య - మోపాల్

ఫోన్ ట్యాపింగ్ లో భాగం పంచుకున్న ప్రతి ఒక్కరూ జైలుకు వెళ్లడం ఖాయమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వాఖ్యలు చేశారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో ఇంకా ప్రభుత్వం (మిగతా 2లో)



# పోలీసుల మానసిక ఉల్లాసానికి క్రీడలు అవసరం

- పోలీస్ క్రికెట్ మ్యాచ్ ప్రారంభ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ వెల్లడి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి 2లో



# ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుని క్రూరత్వం

**- విద్యార్థిని ఆమె అమ్మమ్మపై దాడి**

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలో జరిగిన శనివారం నాటి దారుణ ఘటన విద్యా రంగాన్ని కుదిపేసింది. జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న ఓ ఉపాధ్యాయుడు, పాఠశాలకు ఐదు రోజులుగా రాకపోయిన విద్యార్థిని పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆమెను తీవ్రంగా కొట్టిన ఘటన చోటు చేసుకుంది. ప్రత్యేకంగా ఈ విద్యార్థిని తల్లి పనిముట్లలో ఉండటంతో ఆమెకు తోడుగా ఉన్న అమ్మమ్మ, మనవరాలిని రక్షించడానికి ప్రయత్నించగా, ఆమెపై కూడా ఉపాధ్యాయుడు దాడికి పాల్పడ్డాడు. ఈ దృశ్యం పాఠశాలలోని ఇతర విద్యార్థుల ముందు చోటుచేసుకోవడం గమనార్హం. శారీరకంగా హింసకు గురైన విద్యార్థిని తీవ్ర భయంతో బాధపడుతుండగా, ఆమె తల్లిదండ్రులు ఈ విషయాన్ని సూర్య దినపత్రికకు తెలియజేశారు. అనంతరం ఈ విషయాన్ని జిల్లా విద్యాధికారి రాజు దృష్టికి తీసుకెళ్లి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వాస్తవానికి, రాష్ట్ర ప్రభుత్వం మనబడి-నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా నడుస్తోంది. అదే సమయంలో బడికి రాని విద్యార్థులను తిరిగి చేర్చే యత్నాలు జరుగుతున్నాయి. అలాంటి నేపథ్యంలో ఉపాధ్యాయులు ఈ స్థాయిలో క్రూరత్వాన్ని ప్రదర్శించడం విద్యా రంగానికి మచ్చతెచ్చే విషయం. స్థానిక ప్రజలు, బాలల హక్కుల ఉద్యమ కార్యకర్తలు ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తున్నారు. ఒకవైపు విద్యార్థులపై ఒత్తిడి పెరుగుతున్న తరుణంలో, మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టాల్సిన ఉపాధ్యాయులే శారీరక దాడులకు పాల్పడటం తీవ్రంగా



తప్పుబడతోం ది. బాలకార్మిక నిషేధ చట్టాలు, బాలల హక్కు లు, స్కూల్ ఫ్రెండ్లీ వాతావరణం వంటి అంశా లు కొలదిరుస్తుండగా, ఇలాంటి ఘటనలు ప్రభు త్వ సంకల్పానికి భంగం కలిగించేలా ఉన్నాయి. ఈ నేపథ్యంలో పాఠశాల విద్యా శాఖ, జిల్లా విద్యా సంస్థలు వెంటనే స్పంది ంచి, బాధిత విద్యార్థిని మరియు ఆమె కుటుంబానికి న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. సదరు ఉపాధ్యా యునిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవా లని, తద్వారా భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నది విద్యార్థి సంఘాల, తల్లిదండ్రుల ఆకాంక్ష. ఇటువంటి ఉదంతాలు పాఠశాలల్లో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. విద్యార్థులు భయపడకుండా చదువుకునే వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారికి తగిన శిక్ష విధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి

**-పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షుడు**

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్ చెప్పారు. ఆదివారం హైదరాబాద్ లోని గాంధీభవన్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కోఆర్డినేటర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై తీసుకుంటున్న చర్యలను వివరించారు. అంతకుముందు రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అధ్యక్షుడు సునీల్ పన్వర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, అంకం రాజు పార్టీ నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో జెండా మోసిన వారికి న్యాయం జరుగుతుంది

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీలో కష్టకాలంలో జెండా మోసిన వారికి న్యాయం జరుగుతుందని, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ చెప్పారు. ఆదివారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన అన్ని మండలాల కమిటీల వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో అన్ని మండలాల పార్టీ అధ్యక్షులను నియమించడం జరుగుతుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు

## నైట్ వాచ్ విమెన్ పోస్టు కోసం దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య రాజంపేట**

రాజంపేట మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నైట్ వాచ్ విమెన్ పోస్టు కోసం మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆదివారం పాఠశాల ప్రత్యేక అధికారి శ్రీవాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. రాజంపేట మండలానికి చెందిన మహిళా అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి, పని అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ అర్హత పత్రాలతో సంబంధిత సమయంలో హాజరు కావాలన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని కలిసిన జనరల్ సెక్రెటరీ

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమితులైన బద్దం ఇంద్రకరణ్ రెడ్డిని మహేష్ కుమార్ గౌడ్ అభినందించారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో ఇంద్రకరణ్ రెడ్డి చేసిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం శ్రీనివాస్, పండ్ల రాజు, యూత్ కాంగ్రెస్ నాయకుడు సందీప్ తదితరులు ఉన్నారు

## రైలు కింద పడి యువకుడు ఆత్మ హత్య

**సూర్య - మోపాల్,**



నిజామాబాదు రైల్వే స్టేషన్ కు సమీపంలో అమ్మ వెంచర్ వద్ద యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాత్రి సుమారు 11గంటల సమయంలో శ్రీనివాస్ వయసు (22) హత్మహత్య చేసుకున్నాడు. మృతుడు హైదరాబాద్ లో కొంత కాలంగా పని చేస్తున్నాడు. కుటుంబ సభ్యులు ఫోన్ చేసి ఇంటికి రమ్మని చేప్పారు. హైదరాబాద్ నుండి బయలు దేరి రైలు పట్టలపై శవమై కనిపించడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. మృతుడు నగరంలోని వినాయకనగర్ వాసి, మృతుడికి అమ్మ, నాన్న, సోదరి కలరు. హత్మహత్య చేసుకోవడంతో కుటుంబ సభ్యులతో పాటు, కాలనీ వసూలు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## రాశి వనం నూతన కార్యవర్గము ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కామారెడ్డి ప్రాంగణములోని రాశి వనము సుందరీకరణ మరియు అభివృద్ధికై 2025-27 సంవత్సరములకు గాను కొత్త కార్యవర్గమును నూతనంగా కార్యాలయాన్ని ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు : కె. శ్యామ్ గోపాల్ రావుకోశాధికారివీరితో పాటు 6 ఇతర కార్య వర్గ సభ్యులను మరియు సలహాదారులను కూడ ఎన్నుకున్నారు. ఇంతకు ముందు ఉన్న కార్య వర్గ సభ్యులను వాడు చేసిన సేవలకు లాదరు కృతజ్ఞతలు తెలిపారు. ఇంక రాబోయే రోజుల్లో రాశి వనమున బడిన కొత్త కార్యవర్గ అభివృద్ధి చేస్తామని ఎన్నికైన సభ్యులు తెలిపారు. రాశివను నము కన్వీనర్ మరియు కళాశాల అధ్యక్షులు కార్యదర్శి అధ్వర్యములో ఈ ఎన్నికల జరిగాయని ఎన్నికల అధికారి ఏ సుధాకర్ తెలిపారు.

## పెన్షనర్ల భద్రతకుహామీ లేని పార్లమెంటు బిల్లును పునఃసమీక్షించాలి

**-ఎస్జీపీఏటీ నాయకుల డిమాండ్**

**సూర్యకామారెడ్డి, జిల్లా ప్రతినిధి**

పెన్షన్ ఆర్ల భద్రతకు హామీలేని పార్లమెంట్ బిల్లును పునసమీక్షించాలని ఎస్ జి పి ఏటి జిల్లా అధ్యక్షులు హనుమంత రెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వం మార్చి 2025లో పెన్షన్లకు గొడ్డలి పెట్టవే నా పించన్ బిల్లు ప్రవేశ పెట్టిందన్నారు. 2026 జనవరి ముందు రిటైర్ అయిన వారిని ఒక గ్రూప్ గా 2026 జనవరి తర్వాత రిటైర్ అయిన వారిని రెండు గ్రూపులు గా చేసి భవిష్యత్తులో పే రివిజన్ వర్తింపు ఉండదని, డి ఎ, డి ఆర్, బకాయిలు చెల్లింపు లో 2026 కు ముందు రిటైర్ అయిన వారికి ఉండదని బిల్లు చెప్తోంది అన్నారు. ఇది పూర్తిగా అప్రజా స్వామికమైన చర్యగా ఎస్ జి పి ఏ టి భావిస్తుందన్నారు. సోమవారం సాయంత్రం కామారెడ్డి కలెక్టర్ కు రిటైర్డ్ ఉద్యోగులు తరలిరావాలని కోరారు. కేంద్ర పెన్షనర్స్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు మోడీ ప్రభుత్వం ఈ బిల్లును సమీక్షించాలని అన్నారు. ప్రధానమంత్రి మోడీకి పెన్షనర్స్ ఫెడరేషన్ లేఖల ద్వారా సంత కాల ద్వారా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని నిర్ణయం తీసుకుంద న్నారు. అందులో భాగంగానే సోమవారం కామారెడ్డి కలెక్టర్కు వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఎస్ జి పి ఏ టి జిల్లా కమిటీ సభ్యులు, పెన్షన్ దారులు తరలిరావాలని కోరారు. ప్రధాన మంత్రికి సంతకాల సమర్పణ రేపు పింఛనుదారుల ఆధ్వర్యములో జిల్లా కలెక్టర్‌కు మెమోరా ండం ఇవ్వడం జరుగుతుందన్నారు. పెన్షన్ అనేది ఉద్యోగుల ప్రాథమిక హక్కు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విజయరామరాజు, ఉపాధ్యక్షుడు శంకరయ్య, కార్యదర్శిలు రవీందర్ సత్తయ్య సత్యనారాయణ ఎన్ ఎన్ రెడ్డి పాల్గొన్నారు.

## 9 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టు 12 వరద గట్ల సమీపంలో పేకాట ఆడుతున్న 9 మంది పేకాటరాయుల్లను ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం అందడంతో పేకాట ఆడుతున్న చోటికి సిబ్బందితో వెళ్లి పట్టుకోవడం జరిగిందన్నారు. పేకాట ఆడుతూ దొరికిన వారు నిజామాబాద్ జిల్లా లోని కోటగిరి మండలానికి చెందిన వారని, నిజాంసాగర్ ప్రాజెక్టు విహార యాత్రకు వచ్చారన్నారు . పేకాట ఆడుతున్న 09 మంది వ్యక్తుల నుండి 40,990 రూపాయలను, 7 సెల్ ఫోన్లను ఒక చెవర్లెట్ టవేరా వాహనాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్సై రాజు

**సూర్య నిజాంసాగర్**



పిట్లం మండలంలోని గద్దగుండు తాండ సమీపంలో పిట్లం హైదరాబాద్161 ప్రధాన రహదారి పై వాహనాలను పిట్లం ఎస్సై రాజు సిబ్బందితో కలిసి ఆదివారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలను వాహనాల వెంట ఉంచుకోవాలన్నారు. వాహనాలను నడిపేవారు డ్రైవింగ్ లైసెన్సును తప్పకుండా కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లను తప్పకుండా ధరించాలని, వాహనాలను నడిపేవారు మద్యం సేవించి వాహనాలను నడపవద్దన్నారు, నిబంధనలను అతిక్రమించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

## బాటా షోరూమ్ లో అగ్ని ప్రమాదం

**సూర్య -బాన్సువాడ రూరల్**



బాన్సువాడ పట్టణంలోని బాట షో రూమ్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆదివారం మధ్యాహ్నం దుకాణం బంద్ చేసి ఇంటికి వెళ్లిన అరగంటలోనే అగ్ని ప్రమాదం జరిగిందని బాధితుడు తెలిపారు. విద్యుత్ ఘాతంతో ఈ ప్రమాదం జరిగినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పెద్ద ఎత్తున పొగలు కమ్ముకోవడంతో, లోపల ఉన్న వస్తువులు తీయడానికి ఇబ్బందులు పడ్డారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పుతున్నారు. షోరూమ్ గదిలో పూర్తిగా దట్టమైన పగలు కమ్ముకోవడం, బూట్లు, చెప్పులు కాలిపోయి వాటి నుంచి వచ్చే వాసన భరించలేక ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బాన్స్వాడ పట్టణంలో ప్రధాన రహదారి పక్కన ఈ బాట షోరూమ్ ఏర్పాటు చేశారు. ఆదివారం నాడు జరిగిన విద్యుత్ ఘాతంతో బాటా షోరూం పూర్తిగా ఖాళీ బూడిద అయ్యింది. నష్టం వివరాలు తెలియాల్సి ఉంది..

# షబ్బీర్ అలీ, మహేశ్ కుమార్ లతో భేటీ అయిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

నిజామాబాద్ నగరంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఆదివారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు బి. మహేశ్ కుమార్ గౌడ్ లతో జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి భేటీ అయ్యారు. రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహం వద్ద వారికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ లతో కలెక్టర్ భేటీ అయ్యి పలు



అంశాలపై చర్చించారు. జిల్లా ప్రగతికి చేపట్టాల్సిన చర్యలు, కొత్త పరిశ్రమల స్థాపనకు అందుబాటులో ఉన్న అవకాశాలు తదితర విషయాలపై పరస్పరం తమ అభిప్రాయాలు పంచుకున్నారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి అధికార యంత్రాంగం చేపట్టే కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందేలా చూస్తామని షబ్బీర్ అలీ, మహేశ్ కుమార్ గౌడ్ లు తెలిపారు. ఈ భేటీలో రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నుడా ఛైర్మన్ కేశ వేణు, సహకార యునియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ చైర్మన్ దిలీప్ కుమార్ తదితరులు ఉన్నారు.

## క్షణికావేశంలో ఉరివేసుకొని మృతి చెందిన వివాహితురాలు


**సూర్య రాజంపేట**



దోమకొండ మండలంలోని చింతామణిపల్లి గ్రామానికి చెందిన లావణ్య (వయస్సు 24) మూడు సంవత్సరాల క్రితం రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన బర్ల ఆంజనేయుతో సాంప్రదాయబద్ధంగా వివాహం జరిగింది. వీరికి అశ్వింత్ అనే కుమారుడు ఉన్నాడు. వివాహం తరువాత ప్రారంభంలో అనుకూలంగా ఉన్న కుటుంబ జీవితం, నిదానంగా ఆస్తి పంపకాల అంశంపై కలహాలకు దారి తీసింది. లావణ్య తన భర్త ఆంజనేయుతో తన అత్తామామల నుండి ఆస్తి పంపకాల గురించి అడగాలని అనేకసార్లు చెప్పినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే భర్త నుంచి సరైన స్పందన లేకపోవడం, ఇటీవల రైతుబంధు సాయం విషయంలో జరిగిన వాగ్వాదం లావణ్యను మానసికంగా కుంగదీసినట్టు తెలుస్తోంది.ఆదివారం ఉదయం ఆంజనేయులు ఇంట్లో లేని సమయంలో, లావణ్య తన బెడ్‌రూంలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఘటనను గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను వెంటనే కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఘటనపై ఎటువంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పుష్పరాజు తెలిపారు..

## టిపిసిసిఅధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు షబ్బీర్ అలీ అల్పార విందు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నిజామాబాద్ పట్టణంలో జరిగే పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు వెళ్తూ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కామారెడ్డి జిల్లా కేంద్రంలో షబ్బీర్ అలీ నివాసంలో కాసేపు ఆగి అల్పార విందు ఆరగించి అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీలో జరుగుతున్నటువంటి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కామారెడ్డి జిల్లా కార్యాలయంకామారెడ్డి పట్టణంలోని షబ్బీర్ అలీ నివాసంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నియోజకవర్గ ముఖ్య నాయకులతో అల్పాహార విందులో పాల్గొని స్థానిక ఎన్నికల కోసం పార్టీ బలోపేతం గురించి దిశా నిర్దేశం చేశారు కాంగ్రెస్ నాయకులు పుష్పగుచ్ఛము ఇచ్చి శాలువాతో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పండ్లరాజు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గూడెం శ్రీనివాసరెడ్డి ఎన్ ఎస్ యు ఐ నాయకులు సందీప్ యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ గుడుగుల శ్రీనివాసరావు గోనె శ్రీనివాస్ మెడికల్ రాజు లక్కపత్ని గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధం కావాలి

**-మాజీ ఎమ్మెల్యే**

**సూర్య- బిక్కనూర్**



రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధం కావాలని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సూచించారు. ఆదివారం మండలంలోని గుర్జకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, తాను త్వరలో మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటిస్తానని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు ఐకమత్యంతో కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు

## మాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

**సూర్య - బాన్సువాడరూరల్.**



రాష్ట్రంలో మాల కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయాలని కార్మిక, ఉపాధి, భూగర్భ గనుల మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి బాన్సువాడ మాల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం హైదరాబాద్ లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన కలిసిన సందర్భంగా పూలమాలలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకుడు అయ్యాల సంతోష్, బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు మీర్జాపురం సాయన్న,బోగాడమిది సాయిలు, సురేష్, పాండు, గంగాధర్, కోటగిరి మండల మాల సంఘం అధ్యక్షుడు భూమేష్, రాములు, పూప్పల సైదయ్య, పొత%శీ%గల్ మండల అధ్యక్షుడు జ్యోతిపాల్, గంగాధర్ పాల్గొన్నారు.

## నిజాంసాగర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య నిజాంసాగర్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2009 -2010 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో 2009-2010 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ రోజంతా ఉత్సాహంగా,ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రక్షణ్,ఆంజనేయులు, సుభాష్,నస్రీన్, నాగరాజు, మాణిక్యరావు, జ్యోతి రాజ్, సరిత, జ్యోతి, లతోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయానికి బోరు మోటారు అందజేత


**సూర్య బాన్సువాడ**



బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండలం అంకోల్ క్యాంప్ గ్రామంలో బీరప్ప మందిరానికి ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ఆదివారం బోరు మోటారుకు సంబంధించిన పరికరాలన్నీ అందజేశారు. గతంలో ఆలయాన్ని సందర్శించిన సందర్భంగా శశాంక్ బోరు మోటారు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు సున్నం సాయిలు, ఆలపాటి హరికృష్ణ, కృష్ణంరాజు, మేకల రామన్న యాదవ్, అనుసూరి శ్రీనివాస్, ర్యాపని మహేష్, రామన్న, కంది పెద్ద మల్లేష్, గంగాధర్ గుప్తా, ఉల్లెంగ గోపి, కొప్పుల సాయిలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ లో విద్యుత్ సమస్య పరిష్కరించాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని హరిజనవాడలో గత కొన్ని రోజులుగా విద్యుత్ సమస్య ఉందని, విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాగారెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన షబ్బీర్ అలీ విద్యుత్ అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తుడుం జీవన్, నాయకుడు రామగల్ల బాబు ఉన్నారు

## పంచాయతీరాజ్ సంఘటన్ లో పాల్గొన్న నాయకులు

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం గాంధీ భవన్లో పంచాయతీ రాజ్ సంఘటన్ మీటింగ్ కు ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్,స్టేట్ ప్రెసిడెంట్ సిద్దేశ్వర్ లను మాక్లూర్ విండో ఛైర్మెన్ అశోక్,మాజీ ఛైర్మెన్ దయాకర్ రావు పుష్పగుచ్ఛం అందించడం జరిగింది.

## పిచ్చి మొక్కల తొలగింపు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పిచ్చి మొక్కలను ఆరోగ్య సిబ్బంది తొలగించారు.శనివారం యోగా దినోత్సవం పురస్కరించుకొని డిఎంహెచ్ఓ చంద్రశేఖర్ ఆరోగ్య కేంద్రం సందర్శించిన సమయంలో పిచ్చి మొక్కలు దర్శనమిచ్చాయి.వెంటనే పిచ్చి మొక్కలు తొలగించాలని వైద్య సిబ్బందికి ఆయన ఆదే శించడంతో వైద్య సిబ్బంది ట్రాక్టర్ల సహాయంతో ఆరోగ్య కేంద్రం పరిసరాల చుట్టు శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి గిరిజన యువకుని మృతి

**- తండాలో విషాదఛాయలు నెలకొన్నాయి**

**సూర్య ఎల్లారెడ్డి,**



విద్యుత్ షాక్ తగిలి ఓ గిరిజన యువకుడు మృతి చెందిన సంఘటన, ఆదివారం ఎల్లారెడ్డి మండలం తిమ్మాపూర్ తండాలో చోటు చేసుకుంది. తండా వాసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....తిమ్మాపూర్ తండాకు చెందిన నేనావత్ రవి కుమార్ (32), ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేసుకుంటూ... బేస్మెంట్ సిమెంట్ పనులకు నీటిని పట్టడానికి సింగిల్ ఫేజ్ మోటార్ ఆన్ చేసేందుకు స్విచ్ వేయడంతో విద్యుత్ షాక్ తగిలి అక్కడ కక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య మంజుల ఇద్దరు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నాడని మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థికంగా ఆదుకోవాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ను కోరుతున్నారు..